విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక, జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు, తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524
# మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY
ఆదివారం, డిసెంబర్ 15 2024 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 68

## ఎట్లుండే... తెలంగాణ ఎట్ల అయింది

● ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ ● గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 14: ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు



వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధ భూమే..

● దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
● అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
● సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!



/హైదరాబాద్, డిసెంబర్ 14: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతు న్నారు. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.తాజాగా బండి సంజ య్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావో ద్వేగాల యుద్ధ భూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి చెప్పుకొచ్చారు.

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

● పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
● తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు



/హైదరాబాద్, డిసెంబర్ 14: రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు.



## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

● మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? ● చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మహేశ్ కుమార్ గౌడ్

/హైదరాబాద్, డిసెంబర్ 14: సినీ నటుడు అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని, అయినా ఆయన కారణంగా ఓ మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. చిత్ర పరిశ్రమ చెన్నై నుంచి

వివరాలు 2లో

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

తప్పు చేస్తే శిక్షపడాలి : మంత్రి సీతక్క



వివరాలు 2లో

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం



● ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు ● వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం ● కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

వివరాలు 2లో

## మార్చి 3 నుంచే ఇంటర్ పరీక్షలు!!

● తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
● పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
● అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

వివరాలు 2లో



● గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
● ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
● ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
● గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం ● గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం ● గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

/హైదరాబాద్, డిసెంబర్ 14: ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్‌నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా

వివరాలు 2లో

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
ఆదివారం, డిసెంబర్ 15 2024

## సీఎం రేవంత్‌కు సింధు ఆహ్వానం...



**హైదరాబాద్,14:** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సింధు. తన పెళ్లికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందించారు.

## చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్‌ఛానల్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

## మహిళపై చిరుత దాడి

### - తలకు తీవ్ర గాయాలు.. రిమ్స్ ఆసుపత్రికి తరలింపు

**ఆదిలాబాద్,డిసెంబర్ 14:** ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడింది. బజార్ హత్నూర్ మండలం డెడ్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రా వంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితురా లిని భీమాబాయిగా గుర్తించారు. బాధితురాలి పరిస్థితి విషమం గా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేక పోయింది. దీంతో పులి మహిళ మెడ భాగంలో తీవ్రంగా దాడి చేసింది. గమనించిన మిగతా కూలీలు కేకలు వేశారు. పులి అక్కడి నుంచి పారిపోయింది. మిగతా కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మి ఆస్పత్రికి వెళ్లేలోగా మృతి చెందింది.

## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రావడానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణమన్నారు. తొక్కిసలాట కారణంగా ఓ పేద మహిళ చనిపోతే చర్యలు తీసుకోవద్దా? అన్నారు. అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగినప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌పై కేసు పెట్టారని, అరెస్ట్ చేశారని, ఆ తర్వాత కోర్టు బెయిల్ (మధ్యంతర) కూడా ఇచ్చిందన్నారు. ఏ నటుడిపై కూడా కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్నారు. తమకు సినిమా వారి పట్ల ప్రేమే ఉందన్నారు.సినిమా తారలపై కేసులు అన్నీ



చట్టం పరిధిలోనివే అన్నారు. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసును కాంగ్రెస్ పార్టీకి ఆపాదించవద్దని కోరారు. దీనిని అధికార పార్టీకి ఆపాదించే ప్రయత్నం తెలంగాణ బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# హనుమకొండలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

- అంగరంగ వైభవంగా ప్రారంభమైన ముకుంద జ్యువెలర్స్



**హనుమకొండ (ప్రతినిధి, డిసెంబర్ 14 ):** మొట్టమొదటి సారిగా హనుమకొండలో జ్యువలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ముకుంద జ్యువెలర్స్ ప్రతినిధులు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ KPHP, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం నందు తమ బ్రాంచ్లను ప్రారంభించామని,



మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు హనుమకొండలో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండి నరసింహారెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నిఖితారెడ్డి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

**/హైదరాబాద్, డిసెంబర్ 14:** విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి




ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

- నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు

**హైదరాబాద్, డిసెంబర్ 14:** నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## మార్చి 3 నుంచే ఇంటర్ పరీక్షలు!!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి



**హైదరాబాద్, డిసెంబర్ 14:** ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది.

## ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

- ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన

**/హైదరాబాద్, డిసెంబర్ 14:** దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

- తప్పు చేస్తే శిక్షపడాలి: మంత్రి సీతక్క




**హైదరాబాద్, డిసెంబర్ 14:** జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నామని, తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని తెలంగాణ మంత్రి సీతక్క అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లో ఓ జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై మంత్రి స్పందించారు.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ వైద్య ఖర్చులను మోహన్ బాబు భరించాలన్నారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమది ప్రజా ప్రభుత్వమని, జర్నలిస్ట్‌లపై దాడులకు చోటు లేదన్నారు. జర్నలిస్ట్‌ల రక్షణకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14, మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాతను శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు.మాతకు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం పౌర్ణమి పురస్కరించుకుని పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు.ఆలయ రాజగోపురం,శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండుగగా సాగింది.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల దుర్గమ్మ నామస్మరణతో మారు మోగింది.ఇందులో భాగంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**
శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్. ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శివారులోని గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి రానున్నారని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు

# 16-12-2024 సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**గ్రూప్ -02 పరీక్షలకు విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14, మెదక్ టుడే న్యూస్:**16-12-2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -02 పరీక్షలకు, సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రజలందరూ 16-12-2024 కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించిస హకరించాలన్నారు.

# కొత్త మేను, డైట్ చార్జీలను లాంఛనంగా ప్రారంభించిన తహసీల్దార్





**- సిఎం రేవంత్ రెడ్డికి ధ ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు .**

**- డైట్, మెనూ చార్జీలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేసిన హాస్టల్ విద్యార్థులు .**

**- తూప్రాన్ సమీకృత హాస్టల్లో విధ్యార్థుల సంబరాలు**

**తూప్రాన్, డిసెంబర్14, మెదక్ టుడే న్యూస్.**సమకృత బాలులా వసతి గృహము, తూప్రాన్ నందు శనివారం తూప్రాన్ తహసీల్దార్ విజయలక్ష్మి నూతన డైట్, మెనూ ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. డైట్, మెనూ చార్జీలు పెంచినందుకు హాస్టల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కొత్త మేను, డైట్ చార్జీలను శనివారం తూప్రాన్ తహసీల్దార్ విజయలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తూప్రాన్ సమీకృత హాస్టల్లో విధ్యార్థుల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో దాదాపు 80మంది విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు పాల్గొని నూతన మెనూ పట్ల సంతోషము వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి లింగేశ్వర్, వసతి గృహ సంక్షేమ అధికారి జనార్దన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభించినట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ. ఒక ప్రకటన విడుదల



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు.ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 21,680 మంది అన్ని ప్రభుత్వ,సంక్షేమ,రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతుంది అన్నారు.డైట్, కాస్మొటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం విద్యార్థుల నాణ్యమైన పౌష్టికాహారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందించామన్నారు విద్యార్థిని విద్యార్థులు, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. డైట్ చార్జీల గురించి వివరిస్తూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే విద్యార్థులకు 950 ఉన్న డైట్ చార్జీలను 1330కి పెంచడం జరిగిందన్నారు, 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు
1160 ఉన్న డైట్ చార్జీలను 1540కి పెంపు చేయడం జరిగింది అన్నారు. ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుకునే విద్యార్థులకు 1500 రూపాయలు ఉన్న డైట్ చార్జీ ఇప్పుడు 2,100 పెంచడం జరిగిందన్నారు, కాస్మోటిక్ ఛార్జీల గురించి వివరిస్తూ 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే
11 సంవత్సరాల బాలికలకు 55 నుండి 175 రూపాయలు పెంపుదల చేసినట్లు వివరించారు, మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి150 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 11 సంవత్సరాలు దాటిన బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి 200 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. కాస్మోటిక్ డైట్ చార్జీల పెంపుతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం, కనపడిందని వివరించారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.

# ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి

**- తూప్రాన్ బాలాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు .**

**- దేవి ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ .**

**తూప్రాన్, డిసెంబర్14, మెదక్ టుడే న్యూస్:**దేవి ఉపాసకులు, యజ్ఞబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో శనివారం తూప్రాన్ లోని శ్రీబాలాంజనేయస్వామి దేవాలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాల ఆంజనేయ స్వామి మందిరంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగాయి. దత్తాత్రేయ విగ్రహానికి అభిషేకం, మంగళ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దైవ కీర్తనలు ఆలపించి, విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దత్త జయంతి సందర్భంగా సోమయాజుల రవీందర్ శర్మ




మాట్లాడుతూ దత్తాత్రేయని జన్మదినాన్ని మార్గశిర పౌర్ణమి రోజున దత్త జయంతిగా జరుపుకుంటారు అని తెలిపారు. ఇది పవిత్రమైన రోజుగా పరిగణించబడుతోందన్నారు. అత్రి మహాముని, మహా పతివ్రత అనసూయల సంతానమే దత్తాత్రేయుడు అని అన్నారు. ఈయన త్రిమూర్తులు అంటే బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుల అంశలతో జన్మించిన అవతారమూర్తి. అందునా దత్తాత్రేయుడు విష్ణువు అంశతో, చంద్రుడు బ్రహ్మ అంశతో, దుర్వాసుడు శివుని అంశతో జన్మించారని పురాణ కథనం ప్రకారం వివరించారు. దత్త జయంతి రోజున తెల్లవారు జామునే భక్తులు నదీస్నానం లేదా ఏటి స్నానం చేసి ధర్శించుకుంటారని తెలిపారు. దత్తత్రేయునికి షోడశోపచారాలతో పూజ చేస్తారన్నారు. జప ధ్యానాలకు ఈ రోజు ప్రాముఖ్యం ఇస్తారన్నారు. దత్తాత్రేయుని యోగమార్గం అవలంబిస్తామని సంకల్పించుకుంటారన్నారు. దత్త చరిత్ర, గుర చరిత్ర, అవధూత గీత, జీవన్ముక్త గీత, శ్రీపాదవల్లభ చరిత్ర, నృసింహసరస్వతి చరిత్ర, షిర్డి సాయిబాబా చరిత్రం, శ్రీదత్తదర్శనం వంటివి పారాయణ చేస్తారన్నారు. ఈ రోజు ఉపవాసం ఉండడం కూడా ఆనవాయితీనే అని వివరించారు. శ్రీపాద వల్లభ అవతారానికి సంబంధించిన ప్రదేశాలు ఉన్నాయి అని తెలిపారు. అవధూత దత్త పీఠం వారి ఆధ్వర్యంలో కూడా కొన్ని దత్తాత్రేయ ఆలయాలు ఉన్నాయన్నారు. దత్తాత్రేయ జయంతి నాడు దత్తాత్రేయ స్వామి ని పూజించడం వల్ల మానవ మనుగడకు కావలసిన గురు బలము, గురుశక్తి ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యం కలుగుతాయని భక్తితో దేవుని పూజించినచో సుఖసంతోషాలతో ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సాయి శర్మ, రామకృష్ణ శర్మ, కృష్ణ, భక్తులు గడ్డం సుధాకర్, పత్కల్ సేటు, చేగురి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**గ్రూప్-2 పరీక్షకు (16) కేంద్రాల్లో (5885) మంది అభ్యర్థులు.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**శనివారంమెదక్ జిల్లాలో గ్రూప్ టు పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయోమెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.తరగతి గదుల్లోని బెంచీలపై అతికించిన హాల్ టికెట్ ల నంబర్ లను అత్యంత జాగ్రత్తగా, సక్రమంగా ఉండే విధంగాసరిచూసుకోవాలన్నారు.అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై సంబంధిత అధికారులను సూచనలు చేశారు.అభ్యర్థులు తికమక పడకుండా పరీక్ష కేంద్రాన్ని సూచించే విధంగా ఫ్లెక్సీ, బ్యానర్ లను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ నెల 15, 16వ తేదీల్లో ఉదయం



10 గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు నాలుగు పేపర్ల వారీగా ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం (5855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు.
మెదక్ నియోజకవర్గంలో 11 పరీక్షా కేంద్రాలకు గాను 3,769 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, నర్సాపూర్ నియోజకవర్గంలో 03 సెంటర్లకు గాను 1511 మంది, తూప్రాన్ లో 02 సెంటర్లకు గాను 575 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి పోలీస్ సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు.అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. అలాగే గ్రూప్-2కు హాజరయ్యే అభ్యర్థులందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు,అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు.హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోనుఅతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు.మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే లిసమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులోసంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
ఆదివారం, డిసెంబర్ 15 2024

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం

# పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు 40 శాతం మెస్ చార్జీలను,200% కాస్మటిక్ చార్జీలను పెంచాం

**గురుకుల, వసతి గృహాల్లోని పిల్లలకు పుస్తకాలు, డ్రెస్సులు పాఠశాల ప్రారంభం రోజే అందించాం**
**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ,జిల్లా కలెక్టర్.**





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:** నర్సాపూర్ నియోజకవర్గం నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ బాలికల. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , డి ఆర్ డి ఓ శ్రీనివాసరావుమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తథ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ బాలికల. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డిఆర్డిఓ శ్రీనివాసరావు , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా కిచెన్ షెడ్, వంట పాత్రలను, స్టోర్ రూమ్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం జ్యోతి ప్రజలను గావించి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అనేక సౌకర్యాలు కల్పించి విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్నామని చదువుతోపాటు క్రీడల్లో క్రియాశీలంగా పాల్గొనాలని ఇందుకోసం సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహల్లో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా జిల్లావ్యాప్తంగా కన్నుల పండుగల ప్రారంభించుకున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ ఛార్జి లతో పాటు 200 శాతం కాస్మోటిక్ ఛార్జిలను పెంచడం జరిగిందని స్పష్టం చేసారు. 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈరోజు ఈ కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగుతుందని ఇదే డైట్ మెనూ స్ఫూర్తిగా తీసుకొని పగడ్బందీగా అమలుచేయాలన్నారు .ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల. అధ్యాపకులు
సంబంధిత సిబ్బంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పోలీసులు బెదిరిస్తున్నారా.. అయితే ఈ నంబర్లకు కాల్ చేయండి!




**హైదరాబాద్ :** సమస్య పరిష్కారం కోసం ఎంతో మంది బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు. కానీ.. అందరికీ న్యాయం లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. బాధితులనే పోలీసులు బెదిరించిన ఘటనలు లేకపోలేదు. దీంతో సమస్య పరిష్కారం కాక.. ఫిర్యాదు చేసే దారిలేక చాలామంది బాధలు పడుతున్నారు. అలాంటి వారి కోసం పోలీస్ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇటీవలి కాలంలో పోలీస్ స్టేషన్లలో అధికారులు ఫిర్యాదు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, కేసుల నమోదులో పారదర్శకత పెంపొం దించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. నేరుగా ఫిర్యాదు చేసేందుకు డీపీవో, సీపీ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కంప్లైంట్ సెల్ ఏర్పాటుచేశారు. దీంట్లో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా సెల్ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేశారు.కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కానీ కొందరు పోలీస్ అధికారులు మాత్రం కంప్లైంట్ తీసుకోకుండా బెదిరింపు ధోరణితో వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పైస్థాయి అధికారికి ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎదుట పైస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల విభాగం నంబర్లను ప్రదర్శిస్తున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లాలో దీన్ని అమలు చేస్తున్నారు.ఫిర్యాదుల విభాగానికి వచ్చిన కంప్లైంట్లను పరిశీలించి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఓ అధికారికి బాధ్యతలు అప్పగించారు. ఏదైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదు అందితే.. బాధితుడి వివరాలు గోప్యంగా ఉంచుతూ కంప్లైంట్ తీసుకునేలా చర్యలు చేపడుతున్నారు. సర్కిల్‌లో ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పిస్తున్నారు. అక్కడా కుదరకపోతే డివిజన్ స్థాయి అధికారికి సమస్యను విన్నవించుకునేందుకు ఉన్న అవకాశాన్ని తెలియజేస్తున్నారు.ఈ మూడు స్థాయిల్లోనూ కుదరకపోతే.. జీరో ఎఫ్ఐఆర్ కింద సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో పారదర్శకత పెంపొందించేందుకు కంప్లైంట్‌సెల్‌ను ఏర్పాటు చేశామని.. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే బాధితులు ఈ సెల్‌కు సమాచారం అందిస్తున్నారు. వాట్సప్ ద్వారా సమస్యలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలను పంపే వీలు కూడా ఉంది.ప్రస్తుతం ఈ విధానం రాష్ట్ర వ్యాప్తంగా అమల్లో లేదు. అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి నంబర్లు ప్రదర్శిస్తే.. న్యాయం జరగని బాధితులు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. ఇలాంటి విధానాన్నే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే డిమాండ్ ఉంది. అప్పుడే బాధితులను వినిపిస్తున్నాయి.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును ఎకో టూరిజం గా అభివృద్ధి చేసేలా పగడ్బందీగా చర్యలు చేపడతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు.

**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**
శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు.
అర్బన్ ఫారెస్ట్ పార్కులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎఫ్ఓ జోజి, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఫారెస్ట్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. సంబంధిత వివరాలను డీఎఫ్ఓ జోజిని అడిగి తెలుసుకున్నారు వాచ్ టవర్ నుండి ఫారెస్ట్ అందాలను తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధిపరిచి పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెంచి ఈ పార్కుకు ఆదాయం పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ పార్కు అభివృద్ధి చేసేందుకు డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.నర్సాపూర్ అడవికి మంచి చరిత్ర ఉందని నిజాం కాలం నుండి ప్రాముఖ్యత చెందిన అటవీ సంపద మెదక్ జిల్లాలో ఉందన్నారు,
పర్యాటకులకు కనువిందు చేసేలా పార్కు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.4,300 ఎకరాలలో మెదక్ జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నరసాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఉన్నట్లు పేర్కొన్నారు ఆఫీసర్స్ గెస్ట్ హౌస్ పర్యాటకుల కాటేజీలు రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజ్, వసతులు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ పార్కులో చెక్ డామ్స్, రాక్ ఫీల్ డాం, 50 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.
685 మీటర్ల ట్రెక్కింగ్, 700 మీటర్ల సైక్లింగ్, 50 వేల లీటర్ల వాటర్ సంప్ నిర్మాణం, ప్లాస్టిక్ రహితంగా పార్కు రూపుదిద్దుకోవడం, పార్కులోపిల్లలు
ఆడుకోవడం కొరకు సౌకర్యాలు, మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు మెయిన్ గేట్ ప్లాజా, వాచ్ టవర్ నిర్మాణం సెమీ ప్లాంటేషన్ సెమీ మెకానికల్ 10 ఎకరాలు, ప్లాంటేషన్ లేబర్ ఇంటెన్సివ్







15 ఎకరాలు అర్బన్ పార్క్ ఏరియా కింద 42 ఎకరాలు, జిజిపి ప్లాంటేషన్ 10 ఎకరాలు, యూత్ బేరింగ్ ప్లాంటేషన్ నాలుగు ఎకరాలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రొడక్షన్ టెక్చర్ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
రాబోవు రోజుల్లో ప్రతి ఫారెస్ట్ ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచనకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు
పర్యాటకులకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ గొప్పతనం అని కొనియాడారు. అటవీ , దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో టూరిజం టెంపుల్ టూరిజం అభివృద్ధి దిశగా జిల్లాను ప్రథమ స్థానం నిలుపుతామన్నారు.
నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఆదాయ వ్యయాల గురించి వివరిస్తూ 153 లక్షల 98,000 ఆదాయం సమకూరగా పార్కు అభివృద్ధికి 35 లక్షలు ఖర్చుపెటగా 18 లక్షల రూపాయలు నిల్వలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,12,000 మంది పర్యాటకులు సందర్శించారని అధికారులు వెల్లడించారని చెప్పారు కాటేజీ నిర్మాణం చేపట్టినట్లయితే పర్యాటకులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. హైదరాబాద్ బొటానికల్ గార్డెన్ మాదిరిగా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును అభివృద్ధి చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారుఈ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ప్రకృతి రమణీయత , వృక్ష సంపద, పక్షులు జంతువులు పర్యాటకులను కనువిందు చేస్తాయన్నారు పార్కులో సదుపాయాలు మెరుగుపరిచి పర్యాటకుల సంఖ్య పెంచి ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించడమే ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పోలీస్, రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**చదువుతో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడమే ధ్యేయంగా అడుగులు**
**8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తరువాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు.**
**విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా మెనూ రూపకల్పన.**
**విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**
**విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి.**
**తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లల చదువును ఆపొద్దు.**
**ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలి.**
**మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.**




**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14, మెదక్ టుడే న్యూస్:** శనివారంరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పథకాన్ని



ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఈసందర్భంగా విద్యార్థులందరూ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు.అలాగే పాఠశాల/జూనియర్ కళాశాలలోని తరగతి గదులను, పరిసరాలను, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించి, మంచిగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను మైనంపల్లి రోహిత్ రావ్ అభినందించారు.
ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గుణాత్మక విద్య నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా విద్యను అభ్యసించాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు
వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని, చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయకూడదని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి శాసనసభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఎస్ఓపీ హ్యాండ్ బుక్ ను విడుదలచేశారు.విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పటిష్టమైన విద్యా వ్యవస్థ తోనే మెరుగైన సమాజ నిర్మాణం: సాధ్యమవుతుందని ఆర్డిఓ రమాదేవి తెలిపారు.





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,14,మెదక్ టుడే న్యూస్:**శనివారం కామన్ డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని మెదక్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ ఉమెన్ లో ఆర్డీవో రమాదేవి ప్రారంభించారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 40 శాతం డైట్ చార్జీల చార్ట్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులను ఉద్దేశించి రమాదేవి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని , నూతన మెనూను ప్రతి పాఠశాలలో పాటించాలని అన్నారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో డైట్ చార్జీలనుఎప్పుడు పెంచలేదని,రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 40% డైట్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను తు.చా తప్పకుండా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ నూటికి నూరు శాతం పాటించాలని,ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..